ChimataMusic.com
Patha Patala Parnasala

# చినుకులా రాలి.. నదులుగా సాగి

చిత్రం: నాలుగు స్థంభాలాట (1982)

పాడినవారు: బాలు, సుశీల

సంగీతం: రాజన్-నాగేంద్ర

గీత రచయిత: వేటూరి

---

పల్లవి:

చినుకులా రాలి.. నదులుగా సాగి

వరదలై పోయి.. కడలిగా పొంగు

నీ ప్రేమ.. నా ప్రేమ.. నీ పేరే నా ప్రేమ

నదివి నీవు.. కడలి నేను

మరిచి పోబోకుమా.. మమత నీవే సుమా!

ChimataMusic.com
Patha Patala Parnasala

చినుకులా రాలి.. నదులుగా సాగి

వరదలై పోయి.. కడలిగా పొంగు

నీ ప్రేమ.. నా ప్రేమ.. నీ పేరే నా ప్రేమ

చరణం 1:

ఆకులు రాలే వేసవి గాలి నా ప్రేమ నిట్టూర్పులే

కుంకుమ పూసే వేకువ నీవై తేవాలి ఓదార్పులే

ప్రేమలు కోరే జన్మలలోనే నే వేచి ఉంటానులే

జన్మలు తాకే ప్రేమను నేనై నే వెల్లువౌతానులే.. వెల్లువౌతానులే

హిమములా రాలి.. సుమములై పూసి

ఋతువులై నవ్వి.. మధువులై పొంగి

నీ ప్రేమ.. నా ప్రేమ.. నీ పేరే నా ప్రేమ

శిశిరమైనా.. శిథిలమైనా.. విడిచి పోబోకుమా.. విరహమై పోకుమా!

చరణం 2:

తొలకరి కోసం తొడిమను నేనై అల్లాడుతున్నానులే

పులకరమూదే పువ్వుల కోసం వేసారుతున్నానులే

నింగికి నేల అంటిసలాడే ఆ పొద్దు రావాలిలే

పున్నమి నేడై రేపటి నీడై ఆ ముద్దు తీరాలిలే.. ఆ తీరాలు చేరాలిలే

మౌనమై వెలసి.. గానమై పిలిచి

కలలతో అలిసి.. గగనమై ఎగసి

ఈ ప్రేమ.. నా ప్రేమ.. తారాడే మన ప్రేమ

భువనమైనా.. గగనమైనా.. ప్రేమ మయమే సుమా.. ప్రేమ మనమే సుమా!

ChimataMusic.com
Patha Patala Parnasala

చినుకులా రాలి.. నదులుగా సాగి

వరదలై పోయి.. కడలిగా పొంగు

నీ ప్రేమ.. నా ప్రేమ.. నీ పేరే నా ప్రేమ

నదివి నీవు.. కడలి నేను

మరిచి పోబోకుమా.. మమత నీవే సుమా!